

# పేరంటం

(ఏకాంకిక)

ఐ.వి.యస్.అచ్యుతవల్లి

ఇందు వచ్చు పాత్రలు :

కామేశం : ఆఫీసరు (40 సం· వుండొచ్చు)
మనోహారీదేవి : (ఆఫీసరుగారి భార్య) 36 సం. వయస్సు
ముకుందరావు : గుమాస్తా (35 సం.
మంగళాంబ : ముకుందరావు భార్య.
బంట్రోతు : (కొంచెం ముసలిగా వుండొచ్చు)
రేణూ : ఆఫీసరుగారి పెద్దమ్మాయి 16 సం. వయస్సు.

## 1 వ రంగము

(ఆఫీసరుగారి ఇల్లు డ్రాయింగురూం సోఫాకుర్చీలు. టేబిలుమీద, ట్రాన్సిస్టరు వగైరా హంగులతో వుంటుంది. ఎన్ని రకాలైన సామానులూ, వస్తువులు. అరిస్టొక్రటిక్ ఎప్పియరెన్సు వుండాలి. తెరలేచే సరికి రేణూ ఒక అట్టకాగితం తీసుకుని, కాలుమీద కాలువేసుకుని, వూగుతూ, ఏదో వ్రాస్తూ వుంటుంది. తెరతోసుకుని. చిన్న [illegible] కిచెన్‌లో. చేతులు తుడుచుకుంటూ, మనోహారీదేవి వస్తుంది.)

మనో: ఆఁ! వ్రాసావా లిస్టంతా? ఏదీ మళ్ళీ ఒకసారి చదువు! ఏమి మర్చిపోయానో ఏమిటో!

రేణూ: స్వీటు ప్యాకెట్లు వంద, మిఠాయి కిళ్ళీలు వంద, యాపిల్సు వంద, [illegible] వంద, 25 గ్రాముల తీపివక్క పాకెట్లు వంద, అరటిపళ్ళ గెలలు రెండు. తమలపాకుల కట్టలు 2 చాక్లెట్లు 2 పౌన్లు—

కామేశం: (లోపల్నుంచి, కోటు తొడుక్కుంటూ, హడావిడిగా వస్తూ) ఆఁ ఆఁ! ఇంక చాలు అమ్మా! ఏమిటమ్మా? నీకేమన్నా మతిపోయిందా? ఇంతఖర్చుతో ఇప్పుడీ పేరంటం, చేయకపోతే ఏం? అయిదారు వందలు కావాలి. ఈలిస్టులో సరుకులు కావాలంటే!

మనో: (నవ్వుతూ) మీరేం కంగారు పడకండి, మీరేమీ కాసీ ఇయ్యక్కర్లేదు ఈరెండు రోజులూ. ఇంట్లో పేరంటం హడావిడి వుందని, బంట్రోతుని, క్లర్కులని ఇంటికి పంపుతూవుండండి, సరుకులు వాటంతటవే వస్తాయ్!

కామే: (అక్కడున్నకుర్చీలో చతికిలబడి) ఏమిటేమిటీ? సరుకులు వాటంతటవే వస్తాయా? ఎలావస్తాయీ? ఇదేమన్నా పౌరాణిక కాలమా? గిన్నో చెంబో బోర్లించితే, పంచభక్ష్యపరమాన్నాలూ, రంభావికీలేకపోతే ఏ మేనకగారుకు ఎవరన్నా షాపులు తెరిచారా? డబ్బులేందే సరుకు లెలావస్తాయి? (విసుగ్గా అంటాడు.)

మనో: (చిరాగ్గా) మీకు తెలీకపోతే వూరుకోండి! మా అవ్వలేవో మేము పడతాం! తెలుగురాదపిల్లలు స్కూళ్ళకి వెళ్ళాలి! పెద్దాళ్ళదరికి, లంగాలూ, వోణీలూ, చిన్నాళ్ళదరికి ఫ్రాకులు కావాలి! గుడ్డలన్నీ చిరిగిపోయాయి, మనమూ ఈ వూరికి కొత్తగా వచ్చామాయె! ఇక్కడ ఆఫీసర్లని, పరిచయం, చేసుకోవటం ఎలాగ? ఈ పేరంటం చేస్తే, బోలెడు

గుడ్డలూ వస్తాయి మిగిలిన ఆఫీసర్లకి, మరి వేటప్పూ తెలుసుండి. అంచేతనే, మన బాబుగో అమ్మాయికి అయిదో పుట్టిన రోజు పేరంటం, చేయాలని, ఇంతగా తంటాలుపడుతున్నాను. ఒకే దెబ్బకి రెండు పిట్టలురాలే, ఆలోచన చేస్తాను నేను ఎప్పుడూనూ.

కామేశం: (బొజ్జ తడుముకుంటూ) బాగుంది నీ ఆలోచన! అందరూ గుడ్డలు తెస్తారన్న నమ్మకమేమిటి? కొందరు, ఏ బిస్కట్ల పాకెట్లో తెచ్చి, చేతులు దులుపుకుంటారు. కొందరు అవీ లేక పోవచ్చును. బట్టలు కావక్కర్లేకుండా పేరంటాలు చేసేసి, కుటుంబానికి సరిపడగా బట్టలు వచ్చేస్తాయనుకోవటం నా ఇరవయి ఏళ్ళ సర్వీసులోనూ. విన లేదు. కనలేదు.

మనో: (విసుగ్గా) ప్రతిదానికీ అడునవాళ్ళు వేయమంటే వేస్తారు! నలుగురు పిల్లలతో, మీ దర్జాకి సరిపడగా, సంసారం. ఈదుకురావాలంటే మాటలతో వుందా? మూటలతో వుంది! కనుకనే ఈ సంసారం. ఈదుకొస్తున్నానుకానీ, అదే మరొకరయితే. మీ పిల్లల్ని మీకప్ప చెప్పి, ఈపాటికీ.

కామేశం: (లేస్తూ) అబ్బబ్బ! అంత విసుగెందుకే మనూ. నీమాట నేనెప్పుడు కాదన్నాను కనుక, ఇంతకీ బంట్రోతుని ఇంటికి పంపించమంటావు. అంతేనా? సరే! (వాచీ చూసుకుంటూ) టయిమయింది ఆఫీసుకెళ్ళొస్తానూ (నిష్క్రమిస్తాడు.)

రేణు:(తల్లిదండ్రిమాట్లాడుకుంటున్నంతసేపూ చేతిలో ఏదో ఒక పుస్తకం పుచ్చుకుని తిరగేస్తూవుండాలి) మమ్మీ! బత్తాయిలూ, యాపిల్స్, చాకలెట్స్ అన్ని తెప్పించుతున్నావుగదా? మళ్ళీ మామూలు అరటిపళ్ళూ తమలపాకులూ ఎందుకు? టూ హెవీ అయిపోవా?

మనో: నా పెటాల్ మెచెలు! యాపిల్స్, బత్తాయిలు స్వీట్స్ కలిపివున్న, కిళ్ళీ మున్నగునవి వుండిన పాకెట్లు గెజిటెడ్ రాంక్ వాళ్ళకియ్యాలి! అరటిపండూ తమలపాకు, పసుపుకొమ్ము కుంకం పొట్లాం, వుండిన పాకెట్లు బిలోస్టాండర్డు వాళ్ళకియ్యాలి ముఖ్యంగా, మన ఆఫీసుస్టాఫ్‌కి, ఇవి ఇవే సరిపోతుంది. చాకలెట్స్, అయిదేళ్ళలోపు పిల్లలకి పంచాలి! అందరికీ ఒకేలాగ ఇవ్వాలంటే మన తరమవుతుందా?

రేణు: ఎలామమ్మీ? అందరూ ఒకే సారి వస్తారుకదా? అందులో, ఏవరేజ్ వాళ్ళెవరో, అరిస్టోక్రాట్స్. ఎవరో గుర్తుపట్టటం ఎలా? వాళ్ళవి వీళ్ళకి, ఇచ్చేస్తే, ఇంత ప్రయత్నం వృధాకాదూ? అందులో మన సరసమ్మకి కంగారెక్కువ కూడానూ!

మనో: పాకెట్టురంగులు రెండు రకాలు తెప్పిద్దాం! లైటు బ్లూకలర్ పాకెట్లు గెజిటెడ్ రాంక్ వాళ్ళకి, బ్రౌన్ కలర్ పాకెట్లు మామూలు వాళ్ళకి ఇద్దాం! ఒకళ్ళకి నువ్వు ఒకళ్ళకి నేనూ, పంచుదాము. ఇల్లాంటి నాజూకు పన్లు పనివాళ్ళకి అప్పచెప్పకూడదు. అంతా గోల్‌మాల్ చేసేస్తారు.

రేణు: అవును మమ్మీ! మొన్న మా ఫ్రెండ్ కాంతి వాళ్ళింట్లో పేరంటం చేసారా! అందరికీ వాళ్ళమ్మగారే స్వయంగా తాంబూలాలు ఇచ్చేరు!

(బంట్రోతు ప్రవేశించుతాడు తలపాగ పంచకట్టుతో వుంటాడు)

బం: అమ్మగారూ! కబురంపించారట!

మనో: అవునోయ్! రేపు మా "మిక్కీ" పుట్టినరోజు! పేరంటం చేయాలి. 'ఏదీ మన ఆఫీసులో వాళ్ళిళ్ళు అన్నీ తెలుసునా?

బం: తెలుసునండీ! నేను, పదేళ్ళాయి సర్వీసుచేస్తున్నాను. పోయిన ఆఫీసరు గారు


శ్రేష్టతలో విశిష్టమైన వక్కపొడి

ఆంధ్ర ప్రజానీకానికి సంక్రాంతి శుభాకాంక్షలు




బ్రాంచీలు : విశాఖపట్నం, ఫోన్ నెం. 4187

విజయనగరం.

ఆనందరావు బాబుగారు పెళ్ళి అంతా నా ఒక్క చేతిమీద జరిపించారండీ!

రేణు: వ్హాట్ మమ్మీ! ఆనందరావు గారు పోయినారా? (ఆశ్చర్యంగా, అడుగుతుంది)

కాం: అవును బుల్లెమ్మగారూ, ఆనందరావు బాబు. వెళ్ళిపోయినాక తవ రాచ్చినారు,

రేణు: ఛంపావ్ కో! ఏ భాష అర్థంచేసుకోవాలంటే, "శేషప్పెరు మాకయ్య" దిగి రావాలి!

మనో: ఆపక, లంచ్‌కి వెళ్ళేప్పుడు. మన స్టాఫ్‌లో పైకెళ్ళిన్న క్లర్క్లలో ఇద్దర్ని ఇంటిపెద్ద కవసరమన్నానని చెప్పు! బజారులో సరుకులు తీసుకురావాలి. మీ అయ్యగారికేవో, అర్జంటు పనులున్నాయట! సాయంకాలం నువ్వు నాలుగింటికల్లా ఇక్కడికి వచ్చెయ్య! పేరంటం పిలవటానికి వెళ్ళాలి! నాకు అందరి ఇళ్లూ చూపిద్దువుగాని!

కాం: అయ్! అల్లాగేనండి! మరయితే వస్తానండి!

రేణు: నేను స్కూల్‌కి లీవు పెట్టనా మమ్మీ!

మనో: అక్కర్లేదు రేపు పెట్టుదువుగాని లే పద!

(నిష్క్రమణ)

తెర వ్రాలిపోవాలి.

## 2 వ రంగము

తెర లేచేసరికి

(మంగళాంబ కుంపటి విసురుతూ కూర్చుంటుంది. అది ఒక చిన్న సంసారపుగది. ఒకవార, మాసిన నవ్వారు మంచం దానిమీద చిందర వందరగ కొన్ని బట్టలు కుంపటి చినచిన్న అర్మన్ సిల్వరు గిన్నెలూ, రెండు టొక్కు పెట్టెలూ, మొదలయిన వాటితో వుండాలి. మంగళాంబ మాసిన కంవేతచీర కట్టుకునివుంటుంది. కుంపటి విసురుతూ. దీర్ఘాలోచనలో మునిగివుంటుంది. ముకుందరావు చేతిలో, మోయలేనన్ని

పైళ్ళకట్టలతో ప్రవేశిస్తాడు! దభ్‌మని ఆ ఫైళ్ళన్నీ నవ్వారు మంచంమీద చప్పుడయేలా, పడేస్తాడు! అదప్పుడికన్న మంగళాంబ కళ్ళెత్తిచూడదు. నవ్వుకుంటూ దగ్గరగా వెళ్ళి)

ముకుం: ఏమిటోయ్! నాకేసన్నా చూడకుండా. అంత దీర్ఘాలోచనలో వున్నావ్? తదీయ కారణంబెద్దియో, నే నెరయవచ్చా? (హాస్యధోరణిలో దీర్ఘాలు తీస్తూ అంటాడు)

మంగ: (చిరాకుపడి) మీకెప్పుడూ వేళాకోళమే! వున్నంతలో నీటుగా వుండాలని, నేనెంత తాపత్రయపడ్డా, మీరు నామాట వినిపించుకుంటారా పెట్టారా! మనకెప్పుడూ, నిత్యదరిద్రమే! ఇవ్వాళ లేవగానే ఎవరిముఖం చూసానో, ఇంత అవమానం పాలుకావాల్సివచ్చింది. ఛీ ఛీ వెధవ దరిద్రసంసారం! (కళ్ళమ్మట నీళ్ళు పెట్టుకుంటుంది.)

ముకుం: (భుజాలెగరేసి) హాం! ఆ దేవతకి మనమీద ఎప్పుడూ అపారకటాక్షమేగా! షష్ఠీరోజున, గంగాదేవిని ఆవ్వానించాల్సినంత అవసరం ఏం వచ్చిపడింది?

మంగ: (మూతి ముడుచుకుంటూ) ఆ వినురే మానమంటాను తిక్కడచ్చిపోయి నేనేడుస్తుంటే కవిత్వం వెలగబెడతారేమిటి? కవిత్వం! (మళ్ళీ మామూలుగా అయిపోయి) ఇవ్వాళ, మన ఆఫీసరుగారి భార్యట! మనోహరి కామేశం గారట! మనింటికి వచ్చారు ఎల్లా వచ్చారనుకున్నారు, తళతళ మెరిసిపోతున్న పెద్ద కారులో వచ్చారు. కామాక్షీ, సూరమ్మ గారివాళ్ళు మనింటిముందు కారాగటం చూసి కుళ్ళుకుని వుంటారు లెండి! నిజంగా, ఆవిడ పెద్ద బనారసు జరీచీర కట్టుకుని, వంటినిండా నగలతో కాంతులీనుతూ దిగుతూంటే, దేవకాంత లాగుందంటే నమ్మండి! ఆచీర ఆ నగలూ, హోహో! చూడటానికి రెండుకళ్లూ చాలవ్! (దిగాలుతో ముఖం కంపెట్టుకుని) ఆవిడ ముందర నేనో! చింకిచేటలా బోసిముఖం మాసిన బట్టాతో. ఏం చేయను! ఏడవలేక నవ్వాను. కూర్చోమనటానికైనా, నోరు రాలేదు. కుర్చీలా సోఫాలా! ఏమున్నాయ్ మనింట్లో ఎక్కడ కూర్చోమన్నా! తల వెతవంతుకు: మంచి ఒక్క బట్టకేనా

ముకుం: (నిముగ్గా) ఎంతకీ ఆవిడ ఐశ్వర్యం, ఆ వేషతవం వర్ణిస్తావు కాని అసలు విషయం, చెప్పవేం?

మంగ: మాటకమునపారేమిటి! అదే చెప్తాచ్చేది: కొ న సూప సంతోషించినా భరాయించలేదు. మీరూ! ఒకళ్ళ కున్నది ఎకిస్తే ఒకమ్మ పోయిందట. అల్లాగా.

> కోభనత్ర పెళ్ళికూతురు: ఏముందోయ్, నీతో యదార్థం చెప్పాలండీ, యేమంత పెద్దవిషయం కాదనుకోండి; అయినా మొదట్లోనే మీకు చెప్పేస్తే అన్ని విధాలా మంచిది. ఊఁ, యేమీలా లేదండీ, నాకే...నాకే..., పాల వృఖ్యసం అంటే.
>
> పెళ్ళికొడుకు: (చిరునవ్వుతో) ఓస్, యింతేనా! నాకు ఏవేవో ఆలోచనలు బుర్రలో గిర్రున తిరిగినై ... అదా, సంగతి, రాత్రి తెల్లవార్లూ నీవు నన్ను కనుకుంటున్నావను కొన్నాను సుమీ; బుసబుసలు వృఖ్యసంబావతా!

ముకుం: ఏం వాక్రువిసావే! ఇంతకీ ఆ మహాలక్ష్మి దేవికి వచ్చిందిటో
మంగ: వాళ్ళ వాలుగో అమ్మాయికి, అయిదో పుట్టినరోజు పండుగట రేపు. పేరంటం పిలవటానికి వొచ్చారు. ఎల్లా గయినా, పోయిన ఆఫీసరు కార్యలాం చదికాదున్నండీ! ఎంత కలుపుగోలుతనం గా మాట్లాడిందను కున్నారు. తప్పకుండా రమ్మని, ఎంతో ఇదిగాచెప్పారు. పాపం అంత సిరిసంపదానున్నా చిన్నమెత్తు గర్వం లేదండీ! నాకూ, పేరంటం వెళ్ళాలని వుందండీ!

ముకుం: దానికేం! పేరంటం వెళ్ళ దానికి వన్నదగాలా!
మంగ: (రెచ్చిపోతూ) పెళ్ళయి పదేళ్ళయింది, పదిహేనేళ్ళబట్టి వుద్యోగం చేస్తున్నారు. ఒక్క రాళ్ళ వక్లె పన్నా చేయించారా! బి. ఏ. ప్యాసు అయ్యారనీ మా నాన్న నాకిచ్చిన అరఎకరం పొలం. తెగఅమ్మి వెయ్యిరూపాయలూ, కట్నం పోసి ఇచ్చారు. నన్నూ! ఒక్క పట్టుచీరన్నా కొన్నారా! చదూకొన్నవాడు చదూకొన్నవాడు అంటూ తెగ మురిసిపోయే వాడు మానాన్న. మీ చదువెం మేరకు కట్టించిందో చెప్పండి. అరిందదాకా, అఫీసులో వ్రాసేదికాక ఇంటికి కూడా, మూడోపెళ్ళి పెళ్లాంలా, ఫైళ్ళు మోసుకువచ్చి తిమురవసారు. ఆడక్కుమాలిన ఫైళ్ళని.

ముకుం: (దిగాలుగా) ఎంత వ్రాసినా తరగందే ఏంచేయనే మంగళా!

మంగ: ఎందుకు తరగవు! వెంకట్రావు గారిని చూడండి. వారుగారు పిల్లలున్నా చేసేది గుమస్తా వుద్యోగమైనా, ఝామ్మంటూ వుంటారు. ఉమాదేవి మ్యాడమ్ కూడా కొన్నారు. మనం వున్నాం పిల్లా జల్లా లేకపోయినా చిన్నపిరికల్లా నెం తీతం వచ్చేదాకా పోళ్ళు తె రు చు కు కూర్చుంటాం.
ముకుం: నా డిలా నేను బల్లక్రింద చేతుల్సాపి కతక లేమన్నా.
మంగ: ధర్మపన్నాలు బాగానే చెబుతారు. మీసీతి మీ నిజాయితీ చూసి, ఎన్ని ఇంక్రిమెంటులు ఇచ్చారు. ఎన్ని ప్రమోషన్సు ఇచ్చారు. ఎక్కడ వేసినగొంగళి అక్కడే వుంది.

ముకుం: అబ్బబ్బ. ఏమిటీ పేదహోష మంగళా. నేను క్షలార్జించి నీమెద నింపలేదు కనుకనే. ఆఫీసులో చేసిచేసి ఇంటికి రాగానే, నీపిచ్చి. ఈ మంగళ హారతులన్నీ ఇంతతేలిగ్గా తీసుకుంటున్నాను. అదే నేనో లంచాధికార్నయితే, వారానికోసారన్నా దర్శనం నీకు లభించేదా చెప్పు. మాకామేశంగారు గొప్పలాటి మనిషిలా వున్నారే. వెనకటికి. మావూరి కరణంగారిలా, చేయరుకదా. ఈ పేరంటం వరసమూపే అల్లాగేవుంది. (ఆలోచనగా అంటాడు)

మంగ: ఏం చేసేవారేం ఆయన!
ముకుం: ఏం చేసేవాడో. తెలుసా. వకాలంలో భూమికిస్తులు ఎవరు కట్టలేకపోతూ, తనే స్వంత డబ్బు పోసి వారి కిస్తుల్క్రింద జమకట్టుకొని వుంచేవారు. ఎన్నిసార్లు తమాట అయినా, అవసరంగా అందరికి ఒళ్లో పాలుకమల్లే వుండేవారు.
మంగ: ధర్మాత్ములు, ఆయన ఇల్లూ, మరి అలానే. అయ్యవారి సత్రంలావుండేవుండేది.


ముకుం: (హాషారుగా) నవ్వులోకాలు వేసావు. ఆ ధర్మరాజుగారిల్లు అయ్యవారి సత్రంలా ఎందుకుంటుందీ! అయ్యంగారి ఇసప్పెట్టిలా వుండేది. అక్కడేవుందో తమాషా.

మంగ: వెధవ నస్పెన్సుపెట్టక చెప్పు దురూ.

ముకుం: కథాంశంలువకిదే వనువ్వా కంగారుపడకు. ఆయన ఏంచేసేవారంటే అర్నెల్లకోసారి, నవరత్నమేతంగా, పీటలమీద కూర్చుని సత్యనారాయణ వ్రతం జరిపించేవారు జాతి మత వర్గ భేదం లేకుండా అందర్నీ పేరుపేరునా, పిలిచేవారు. దగరుండి కొసరికొసరి, భోజనాలు పెట్టించేవారు. ధర్మరాజు రాజసూయాగం చేసినట్లు ఈ ధర్మాత్ముడు వ్రతం చేస్తుంటే, రిక్త హస్తాలతో వస్తారా! అందులో దేవకార్యమాయె. యథాశక్తి తదాశక్తి అన్నట్లు వాళ్ళ వాళ్ళ శక్తి సామర్థ్యాలనిబట్టి, నూరు పంచి పదిమార్లదాకా, కానుకలు సమర్పించుకునేవారు. వ్రతానికి భోజనాలకీ ఖర్చులుపోనూ లేదంటే పదివేలయినా జమతేలేది.

మంగ: (కళ్ళు పెద్దవిచేసి) నిజంగా!
ముకుం: నిజమే, అందమాడే అసవర మేమిటి అల్లాగే. మా ఆఫీసరుగారు కూడా. రెండు మూడు నెల్లకోసారి పుట్టినరోజులో. పురుడురోజులో, పేరంటాలుచేసి దాదా, లాగుదామనుకుంటున్నారు కాబోలు ఇంతకీ నువ్వు చెప్పొచ్చేదేమిటి!

మంగ: ఏముందే, ఆవిడ ఎంతగానో పిలిచారు. పేరంటం మానేస్తే ఎం బాగుంటుందీ నాకూ వెళ్ళాలనేవుంది.



30

నాకూ ఓ వాకొక్క మంచి చీరైనా లేదు పెళ్ళినాడు మీరు పెట్టిన బనారసు చీరె కట్టుకుంటే ఏం బాగుంటుందీ పాతకాలం మా తయారు వలా వుంటాను.

ముకుం; నిజమే మరి, అయితే ఏం చేయమంటావ్?

మంగ: [కళ్ళు క్రిందికి వాల్చి గుమవుగా ఏంలేదు. ఎలాగూ, సంక్రాంతి పండుగ దగ్గరో పడింది నాకొక్క షిఫాన్ చీర కొనండి. రోజారంగు షిఫాన్ చీరకట్టు కోవాలని నా చెన్నాళ్ళనుంచో కోరికగా వుంది ఏమండీ, కొనరూ?

ముకుం: (నవ్వుతూ) ఏమికేమిటీ? నీకిప్పుడు షిఫాన్ చీర కొనాలా? "వెర్రి కుదిరింది తలపాగాలా రోకలి చుట్టండీ" అన్నట్టు వెనకటికి నీ మేనమామ ఎవరో, అసలే నెలాఖరు రోజులు, అయినా వాళ్ళ మాటకు, ఆ చేసే పేరంటం ఏదో వస్తు వెళ్ళిన వసుపీక్‌లో చేయకూడదూ?

మంగ; (నవ్వి) బాగుందండీ మీ వరస ఆ పారలుస్తుటిన తిథివార నక్ష త్రాల ప్రకారం చేస్తారు కాని వస్పీక్‌లో ఎలా చేస్తారండీ.

ముకుం; ఓహో చంపావు. పుట్టింరోజు అలా చేస్తారా. నాకు తెలీదులే ఇంతకీ నువ్వు నే దెమిటి?

మంగ: ఏం లేదు. మీరు బజారుకు పోయి వాళ్ళ పేటికి. ప్రాక్ గుడ్డా బిస్కట్టు పాకెట్టూ, పళ్ళు తెండి మంచిరకం తెండి. చెత్తరకా సీరకం తేకండి బాగుండదు.

ముకుం; తేవటానికేం నాకేం అభ్యంత రం లేదు. కుబేరుణ్ణి అడిగినా, అప్పు పుట్టని రోజులు ఈనెలాఖరు రోజులు, ప్రాక్ గుడ్డా పళ్ళూ, బిస్కట్లూ అన్నిటికి కలంటే పాతిక రూపాయలన్నా వుం డాలి. పరీ అడబ్బు ఎక్కడ్నించి తేను, అమ్మాయిగారూ?)

మంగ: మీరు ఏమీ అనుకోకండి నంద ర్భం వచ్చింది కనుక అడుగుతున్నాను. మనింటిలోన గొలుసు (మెళ్ళో గొలుసు తీస్తూ) మార్వాడీ కొట్టుకి పట్టుకొ వెళ్ళకూడదా, మనకి ఏనెల గడిచింది




చెప్పండి?

ముకుం : (నవ్వుగా) అయితే ఇప్పు డేమంటావ్?

మంగ : ఏమంటానూ? ఈ నెల కూడా ఒక యాభయి రూపాయలు దీని మీద అప్పు తెమ్మంటాను వాళ్ళ పాపని కానుకలతో పాటు, నా చీరకూడా సొమ్ము సరిపోతుంది.

ముకుం ; (కోపంగా) నీకేమన్నా పిచ్చా! ఈ కరువురోజుల్లో అప్పులు చేసే తీర్చుకోగలమా? రూపాయికి రెండు అణాలు వడ్డీలు లాగుతారు! మన కొచ్చేముష్టి జీతంలో, యాభయి రూపా యలు అప్పు తీర్చేస్తే ఇంక నెలంతా ఏం తింటాం? గడిచినావి. అదీలేదు. ఇప్పుడు దానికే రేషనుకొద్దు లొస్తున్నా యట!

మంగ : (ఉడుకు మోత్తనంతో) ఇదివర కెన్నిసార్లు తెలేదు? మీ చెల్లి పురుడుకి వచ్చినప్పుడు తేలేదా? మీ తమ్ముడూ పరదలా వచ్చినప్పుడు తేలేదా? అప్పుడు, నన్ను మంచి చేసు కుని మాయమాటలు చెప్పి, ఈ గొలుసు అద్దెకు తీసుకుని, మీ వాళ్ళందర్నీ ఘనా నాగా సత్కరించారు. పండుగ దగ్గరవు తోంది కదా అని అడిగాను. నా సరదాలు అంటే లోకువే మీకూ పోనెండి (ముక్కు ఎగపీలుస్తూ చెంగుతో కళ్ళు అద్దుకుంటుంది.)

ముకుం : (విస్మయంగా) అబ్బా— అడక్కావే పిచ్చిదానా! ఎప్పుడో ఇచ్చేసి నాటి మాటలన్నీ తీసుకొచ్చి దెప తావు నేనేం చేయను చెప్పు! అసలు పేరంటం మానెయ్యి! తీరిపోతుంది, మా అమ్మకి వంట్లో బాగుండలేదు. అని చెప్పేస్తాను. ఈ గొలుసుకొస్తా, తాకట్టు పెట్టాననుకో నువ్వేమయినా, దోసిపెడతో వెళితే ఏం బాగుంటుందీ? (లాలనగా అంటాడు.)

మంగ : (కొంచెం తేరుకుని) ఆ గొడవ మీ కెందుకూ! మీరు, నేను చెప్పి నట్లు చేయండి! (అశగా) పక్కింటి సూరమ్మ పడిన్నరకి కాసులదండా, వడ్డాణం, పెట్టుకు వెళ్తామంటేండి.

ముకుం ; అవిడవగలు ఎరువు పెట్టుకుంటావా! ఆవిడ ఇస్తుందో ఇవ్వదో!

మంగ ; ఆపినను గాకింట్లో పేరంటం అని తెలుసుగా! తప్పకుండా ఇస్తుంది! ఆవిడ వచ్చినప్పుడు చూసారుగా! ఇంక మీరు త్వరగా బజారుకు వెళ్ళండి! (గొలుసు తీసి ఇస్తుంది. ముకుందరావు వెళ్ళబోతూంటే.)

మంగ ; ఇదిగో మర్చిపోయాను.

ముకుం : ఇంకా ఏమిటీ?

మంగ ; వచ్చేప్పుడు, చామంతి పూలూ, మరువం పట్రండి. పేరటం వేళకి వాకిట్లోకి వస్తారూ రావో!

ముకుం : సర్లే! నే ను వె ళ్తా ను
నిష్క్రమిస్తూండగా తెర (వ్రాలుతుంది)

# 3 వ రంగము

తెర లేచే సరికి

(మొదటి రంగములు వేసిన సెట్టే కనిపిస్తుంది. మనోహరిదేవి, కుర్చీలో కూర్చుని, ఏదో పుస్తకం తిరగవేస్తూ వుంటుంది. కామేశం ప్రవేశిస్తూ)

కామే : మొన్నటి కిటీ ఫంక్షన్ చాలా కలర్‌ఫుల్‌గా జరిగింది కదూ! ఇవ్వాళ, మా క్లబ్బులో వస్తూంటే కంగ్రాట్యులేటు చేసారు. మమా! ఎందుకో తెల్సా? ఫర్ హేవింగ్ ఎ. గుడ్‌టేస్ట్. అండ్. నైస్ డిస్ప్లే అని. (మనోహరిదేవి బుజం తట్టి, తనూ ఇంకో కుర్చీలో కూర్చుంటారు.)

మనో : (గర్వంగా) మరి నా ప్లానంటే ఏమిటనుకున్నారు? ఏదో ఊళ్ళు అవి, తిని పారేసారు మీ మగాళ్ళు! తిన్గా వుద్యోగాలయితే వెలగ బెడతారు కాని. లౌకిక జ్ఞానం, కలివిడితనం, ఆలోచనా, పాలోచనా రావు మీకే!

కామే : సరి సర్లే! ఇంతకీ ఎవరెవ రొచ్చారు ఏది నాకీ క్యాంపులోనే సరి పోయింది. మన ఆఫీసు స్టాఫ్ వాళ్ళన దరూ వచ్చారా? ఎప్పుడూ ఏడుపు గొట్టు ముఖాలతోవుంటారు. ఎవరైనా ఏమయినా తెచ్చారా లేకపోతే చేతికద్దు రాగోతమేనా మనకి!

మనో : అంతా వచ్చారు. లేకంటే అరవయి రెట్సయ్ రకాల గుడ్డలు, మీటరు, పదిహేనూ, ఇరవయి రూపా యిలు వుంటే క్వాలిటీది. వచ్చాయి. యాభయి అరవయి నిక్షూటు టిన్స్, వొచ్చాయి. అయిదారు నెల్లదాకా, మనం "టీ"కి నిక్షూట్లు కొనక్కర్లేదు. ఇంక వస్తుంటారా! రకరకాలు గరివింతి పోయిందంటే నమ్మండి!

కామే : ఆఁ ఆఁ! అన్ని పళ్ళు వొచ్చాయంటే మమా! జాగ్రత్తేనా. అమ్మో! చూడు మమా! ఈ పళ్ళన్ని, నాలుగు రోజులా, నాకూ పిల్లలకీ, సక్కరపాలే ఇనూండు! కాఫీలూ, టీలూ, మానెయ్యి! ఈ నాలుగురోజులూ, పాల కాఠా కొంచెం తగ్గించు! ఈ నాలుగు రోజులే సుమా. ఏకంగా తగ్గించకు మళ్ళీ!

మనో : ఇంకానా! దానిమ్మ, ద్రాక్ష, పైనాపిల్ మొదలయిన పళ్ళన్ని సిరప్స్ చేసేసి, సీసాలకెక్కించి, స్టెరిలైజ్ చేసి, దాచేసాను. కొన్ని పళ్ళు, ఫ్రిజ్‌లో పెట్టాను. బత్తాయిలూ, నారింజలూ. కమలా ఫలాలూ, బుట్టల్లోనే వున్నాయి. యాపిల్స్, అన్ని "జామ్" చేసేసాను. బుట్టల్లో పళ్ళు గాలితగిలే గదిలోనే పెట్టా లెండి!

రేఖా: (లోపలించి, హడావిడిగా వస్తూ) దాడీ దాడీ! ముకుందరావు షైక్ తెచ్చింది! పెద్ద అరాన్ షాహి గుత్తి, రెండుమూడు, సపోట్స్ తీగా వుంటుంది!

కామే: ఏమిటి! ముకుందరావు ద్రాక్ష గుత్తి పంపిందా! (కోపంగా అంటాడు.)

రేఖా : (తండ్రి కెదురుగా కూర్చుంటూ) పక్క ద్రాక్షగుత్తే కాదు, దాడీ! అరు కాబూలు దానిమ్మపళ్ళు, అరు యాపిలుపళ్ళు అరు, నాగపూరు కమలాపళ్ళు, అరు పళ్ళపూరి నారింజ పళ్ళు పెద్ద బుట్టనిండా, ఒక అట్ట పెట్టెలో పెట్టి పంపాడు. దాడీ!

కామే : (ముఖం చిట్లించి) అన్ని రకాలపళ్ళూ, కొనివుంచి చేతులు దులుపు కున్నాడన్నమాట! ఇదేమన్నా మనదిసం పేరంటం, అనుకున్నాడా! వెధవ గీర!

రేఖా : లేదు దాడీ! రెండు బ్లాకలర్ ఎల్బార్ క్రాస్ గుడ్డలు కూడా కొని పంపాడు. వాళ్ళకి, మన "మిక్కీ" ఎంతుం ఇష్టో తెలుసు కాబోల్ను! ఏకంగా, రెండు మీటర్ల గుడ్డ తెచ్చేసారు! మమ్మీ మమ్మీ, ఆ గుడ్డ నేను వాటికి తీసుకో వద్దా మమ్మీ! (తీసుకుంది.)

మనో: అల్లాగే తీసుకో! చూడు రోజం వరకు ఏం చేసిందో, వాళ్ళ పాత పిలుపులూరా! ఏం లాంటివి అవి. మరతరేసి మరీ రమ్మను! (రేఖా నిష్క్రమిస్తుంది.)

కామే : గుడ్డకూడా పంపారా! పుత్తి పళ్ళు పంపి పోరుకున్నారేమో అను కున్నాను. (తల బాదాడు.)

మనో : వాళ్ళకి పెద్ద బత్తాయి తోట వుందిలెండి!

ముకు : బత్తాయిపళ్ళు పండా. వాళ్ళ తోటలోంచే తీయించి పంపాడు! మన కన్నా వాళ్ళ నయం! నాలుగురాళ్ళు కనపడగానే కోటో. దొడ్డో, ఏర్పాటు చేసుకోవాలనే యావలో వుంటాను అవకాయ పెట్టుకుందామంటే, పుల్లటి మామిడికాయలకి, వాళ్ళనీ వీళ్ళనీ దేబి రించాల్సిందే కదా! వాళ్ళకో అన్నిరి పళ్ళు! ముకుందం భార్య పేరంటానికి వచ్చిందండీ! వంటినిండా వంటి నగలు దిగేసుకొని. పెద్ద జమీందారిణిలా వుందంటే నమ్మండి! పెళ్ళనాడు ఏం చేయిందారో! మళ్ళ చిన్న ముత్తు బంగారం, కరిగించేరా! నలుగు రాళ్లే ఏల్లు అనిపేరు! ముచ్చటగా, మూర్తి రేకంత బంగారమన్నా పెట్టేమా! పేరు గొప్ప ఊరుదిబ్బాను!

కామే : అబ్బబ్బ! ఏం సాధిస్తావు మమా! నాకొచ్చే జీతం అంతా, నీ చేతులోనే పెడుతున్నాను కదా! నా ఖర్చుకి ఏమ్పటన్నా తీసుకోలేదు, "కాణీ తీసుకోలా! నాకు సిగరెట్లు కానీ డ్రింక్స్‌కానీ అల వాటు లేనే లేవు. నీకు తెలిసినదా తగ్గరేముంది మమా! కోటలూ, దొడ్లూ, మనం ఏ ఊళ్ళో వుంటామని కొనుక్కుంటావు చెప్పు! నా ఇరవయి ఏళ్ళ సర్వీసులోనూ, పంతొమ్మిది ఊళ్ళు మారా మాయి! ఎక్కడా స్థిరంగా వున్నామని మేడలూ మిద్దెలూ కట్టిపారేస్తాం! అయినా ముకుందంగారికి, పెద్ద బత్తాయి తోటా పెళ్ళాం వంటినిండా, బంగారమూ! ఎల్లా వచ్చాయంటావు మమా!

మనో : ఏమున్నా ఇచ్చేవాళ్ళుంటే, అడక్కుండానే రాసిస్తారుటండీ ఈ గుమా

పోగాళ్ళు : వాళ్ళల్లో వాళ్ళే సంతోష కుంటారు." అంటా మీ పెద్దోళ్ళి!

కామే : అంతేలే సుమా! సామాన్యం పాపటాలి అంతా ఈ గుమాస్తాంమీదే వుంటుంది ఏమన్నా అంటే, ఆఫీసరు హారజ్యోతిడో, వరకామరుడో, అన్నట్లు చూస్తారు. మనకొచ్చేదంతా, మనస్టేటస్ మెయింటెయిన్ చేయటానికి, హారతి కర్పూరం అయిపోతూంది. ఈ ఇంట్లో కుటుం చూడు! దసరా మామూళ్ళనీ, సంక్రాంతి మామూళ్ళనీ మన దగ్గర తప్పులు దండుతారు కూరా నారా, ఏమన్నా, పెరళ్ళలో కాస్తే గుమాస్తాం కిచ్చుకుంటారు. వాళ్ళావాళ్ళ ఆటే! ఏదయినా. వీపే ఇల్లాంటి విషయాల్లో, సంపాలు చెప్పాలి!

మనో : ఏమన్నాఅంటే, నామీదకే యెగురుతారు తెండా! నా సలహాలు మీకు నచ్చిపోయాయి! పలుగుడు అనపిల్లం కోటి, మీ హోదా కనగుణంగా ఈ సంసారం, నేను కనుక, సాగలాగు తున్నాను. అదే మరొకరయితే ఈపాటికి మీ పిల్లల్ని మీ కప్పుతెప్పి (అంటూ లేస్తుంది.)

కామేశం: (తనూ లేచి) అఁ అఁ! అంతకోపం ఎందుకే మనూ! నీవు సమర్థురాలివి అని, నాకు తెలుసు! అంచేత ఇంటా బయటా నీ సలహా చేయనిదే ఏ పని చేసాను చెప్పు. అసలు నువ్వు ఫుడ్ ప్లానింగ్ కమిషన్‌కి అధ్యక్షురాలివిగా వుండతగిన దానివి! కొంచెం, కులరోషం వుంటబంపించి, నాపాలం ఉచ్చావు. అంతేనా?

మనో : (ముసి ముసిగా నవ్వు కుంటూ) చాల్లేస్తురూ! ఇంకా అక్కట్లు మార్చురా. ఏమిటి అర్థ! వదండి!

తెర వ్రాలుతుంది.

## 4 వ రంగము

తెర లేచే సరికి

(ముకుందరావు ఇల్లు రంగా అలంకరణ అంతా, 2 వ రంగము లాగానే వుంటుంది. 'మంగళాంబ' సంతవిందా నగలతో, రోజారంగు బెర్లిన్ చీరతో వుంటుంది. పెద్ద అద్దం ముందుకు నిలబడి, ఉరదివత, రిబ్బను ముక్క బిగించుకుంటూ అటూ ఇటూ హుషారుగా తిరుగుతూ, "కల నిజమాయెగా కోరిక తీరెగా" అంటూ కూని రాగం తీస్తూవుంటుంది. తలనిండా చామంతి పూలు విందు మువాటలో కలకల లాడుతూ వుంటుంది.) ముకుందరావు తలవంచుకుని వస్తాడు చేతులో ఫైళ్ళ కట్ట వుంటుంది. (భర్త ఆగమనాన్ని చూసిన మంగళాంబ, ఉత్సాహంతో దగ్గరగా వెళ్ళి)

మంగ : వచ్చారా! మీ కోసమే యెదురు చూస్తున్నాను. ముఖం కడుక్కుని రండి కాఫీ ఫలహారం చేసాము. తినుకుందురుగాని.

ముకుం : (వీరసంగా) నా ముఖానికి కాఫీ ఫలహారం కూడానా!

మంగ : (భర్త వైఖరి గమనించక) ఏమండీ! ఈ నగలన్నీ పెట్టుకుంటే ఎల్లాగున్నానండి! మా లక్ష్మీదేవిలా లేనూ? మీ ఆఫీసరుగారింట్లో పేరంటం యెంత వేడుకగా జరిగిందనుకున్నారూ! ఆ చీరలూ నగలూ ఆ మనుష్యులూ, ఆ కార్లూ, చూస్తోంటే, ఇంద్రసభలా వుందనుకోండి! పోన్లెండి! మీ ఆఫీసరు గారింట్లో పేరంటం, ధర్మమా అంటూ, నాకో మంచి చీరె తెచ్చారు. ఏదున్నా అనుకోండి! ఈ నగలు నా వంటిమీద, ఈ రెండు రోజులూ వున్నాయి! నా జన్మకి తృప్తి దొలవెండి సమయానికి మీరు కాంపుకి వెళ్ళిపోయారు. ఏమండీ! నాకో చిన్న కోరిక వుందండీ! జన్మానికో శివరాత్రిలా, ఈ చీరా, ఈ నగలూ, ధరించాను! ఈ క్షణం శాశ్వతం చేసుకోవాలనుంది. ఒక్క ఫొటో తీయించుకోవాలని వుందండీ! నా దగ్గర రెండు రూపాయలు దాచాను. ఫొటోస్టూడియోకి వెళ్దాం. తొందరగా టిఫిన్ తినేయరూ!

ముకుం : (విప్పించు కోవట్టుగా) భార్యవైపు చూసి. నువ్వింకా ఈ పురివేషం తీయలేదేం! ఆ నగలు ఎవళ్ళవి వాళ్ళకిచ్చేయ లేకపోయావా? అర్జంటు, అవి ఎక్కడన్నా పారేసావో, మన పీకంమీద కొస్తుంది. అసలు మన

### తెలివి తేటలు

ఆంధ్రుడు : ఏమయ్యా ఉడిపి స్వామీ, తెనుగుపట్నాలలో మీరు ఎక్కడ హోటలు పెట్టినా, ఆ రోజుల్లో ఆరు అంతస్తులు కడతారు. మరి, మావి అంతంత మాత్రంగానే వుంటవేమిటి, యాతరాలు తరగటమేతప్ప. ఏంచేతనో ఎలా అయినా మీరు చాలా తెలివైనవాళ్ళు సుమా.

హోటల్ కీపర్ : మేము తయారుచేసే పదార్థాలు, విధానం.

ఆంధ్రుడు : జోడుయిడ్లీ, చెట్నీ, సాంబారు విడిగాయివ్వండి. ...ఏమయ్యా! ఈ నీళ్ళవచ్చడేమిటి, పప్పుతో పరిచయం లేని ఈ చూరునీళ్ళేమిటి.

హోటల్ కీపర్ : అఁ అఁ అది సార్ అది. మీకప్పుడే తెల్సి తేటలొస్తున్నాయ్ ; మా తెలివితేటలేమిటో ఆ రహస్యం అప్పుడే మీకు అర్థమౌతున్నది.

రోజాలు బాగులేవు కూడాను.

మంగ ; (చిన్న బుచ్చుకుని) ఫొటో తీయించుకుందామని వుందా వండీ, రెండు రూపాయలు కూడా దాచాను. మీరు వచ్చింతర్వాత, మీరు స్టూడియోకి తీసుకు వెళ్తారని ఈ డ్రెస్సు అంతా, మళ్ళి ఇవ్వాళ వేసు కున్నానండీ, తొరగా కాఫీ తీసుకోండి. చల్లారిపోతోంది !

ముకుం ; నీకొక్కాని మతిపోయిందా ! ఫొటో కావాలేం నీకు, పెద్ద మహాలక్ష్మి దేవిని, దిగివచ్చావనీ,

మంగ ; (ఏడుపు ముఖంతో, అదేం టండీ! అల్లా కసిరేస్తారూ ? నాకొక్క ఫొటో అన్నా ఉందా ? ఈ చీర చిరిగి పోతుంది. నగలు వాళ్ళవి వాళ్ళ కిచ్చే యాలి అందుకనే ఈ చీరా నగలతో ఫొటో తీయించుకుందా మనుకున్నాను. పెళ్ళయి పది సంవత్సరాలయింది. ఒక్క సినిమా కన్నా తీసుకు వెళ్ళారా ? ఏ ముద్దూ ? ముచ్చటా లేకుండానే రోజులు రాళ్ళల్లా వలిగిపోతున్నాయి ! నా ఖర్మ ఇంతేలెండి. (కళ్ళమ్మట నీళ్ళు పెట్టు కుంటుంది )

ముకుం ; (జాలిగా) అదికాదే మంగళా ! వుద్యోగం పోయినేనేడుస్తూ, ఇంటికి వస్తే నీవు ఫొటొలూ, సింగా రాలూ అంటూంటే, చిరాకెయ్యదూ ! ఏమన్నా అంటే కోపం నీకు.

మంగ ; (కళ్లు పెద్దవిచేసి) ఆఁ ! వుద్యోగం పోయిందా ? నిజంగానేనా !

ముకుం ; (దీనంగా) అవును మంగళా, నామీద ఇన్వెస్టిగేట్ చేయించు తారుట ! న్యాయం ఎల్లా వుందో చూడు మంగళా ; ఆఫీసరుగారింట పేరంటం మానితే బాగా వుంటదను కొన్నాం ! ఉత్తచేతులతో వెళితే అంతకన్నా బాగా ఉందనుకొన్నాం. మనింట్లో వున్న ఒకే ఒక బంగారపు కోత తాకట్టుపెట్టి వాళ్ళ పాపకి శామకలు కొన్నాను. టోపిమొతతో పేరంటం వెళ్ళటానికి నామర్దానని, నీవు మెరుపు నగలన్నీ బాగా అలంకరించు కున్నావు !

మంగ : అదే కారణమా ! మీ మీద ఇన్వెస్టిగేట్ చేయటానికి ఎంత ఘోరం !

ముకుం ; ఇంకావుంది మంగళా ! - ఆ మహా ఇల్లాలు కాఫీ అన్నా ఈయ కుండా, పేరంటానికో వంద బత్తా యిలు తేవాలంది ! ఈ గొలుసుమీద ఇంకో పాతిక రూపాయలు అప్పుతెచ్చి, వంద బత్తాయిలూ తెచ్చాను. పెద్దవారిని, డబ్బు అడిగితే ఏం లాభం అనుకుని, మా తోటలోవేలండి, అని ఒక చిన్నకోత కోసాను. దానితో నేనేదో పెద్ద అర్జన పరుణ్ని అనుకున్నారు. అందరిలా నేనూ, బాగా గడ్డి తింటాననుకున్నారు. నా మీద, సస్పెషన్ మూడు నెలలు సస్పెండ్ చేస్తూ ఆర్డర్సు వేశారు. మంగళా, మనం మంచికీ మర్యాదకీ, పోయినా, ఎదురుదెబ్బలు తీస్తారు. మూడు నెలలు వుద్యోగం లేకుండా ఎల్లాగ గడుపుతాం ? బ్లాక్‌మార్కుతో వున్న నాకు ఎవరు ఉద్యోగం ఇస్తారు ? ఫస్టు వచ్చిందంటే ఇంటద్దె పాలబాకీ; వచారి కొట్టుబాకీ ఎలా తీర్చేది ! గొలుసు మీద ఇంకా కాసీ అప్పువుద్దదు మగంళా ఏం చేసేది చెప్పు మంగళా ? నువ్వే చెప్పు. (కళ్ళమ్మట నీళ్ళు కారుస్తోంటే మంగళ అనునయంగా, దగ్గరికి వస్తుంది.)

మంగ ; (కోపంతో) ఛీ ఛీ, వెధవ మనుష్యులు, ఏమీ ఇవ్వకపోతే ఇవ్వ లేదని ఏడుస్తారు, అప్పో సప్పో చేసి, సంతోష పెడదామంటే, మనమేదో, ఎక్కువ తిన్నామనుకుని మండిపోతారు. ఎలా వీళ్ళతో చచ్చేది ? ఏం చెప్తే నమ్ముతారు? మనలాంటి, వుండీ లేని వుద్యోగస్థులంగతులు ఇల్లానే, బాగు లాడుతూ వుండాల్సిందేనా ? (అమా యకంగా) మీరేం తీగుల పడకండి. ఈ మాటెన్నల్లా, మా పుట్టింటికిపోయి వుందాంలెండి !

ముకుం ; చెడి అత్తారింటికి వెళ్ళేదీ? వద్దులే మంగళావద్దు, ఎప్పటి కైనా నా నిజాయితీ రుజువవక పోతుందా ? ఏ మాటలు మానయినా, గుప్పెడు గింజలు సంపాదించక పోము, నా పదిహేనేళ్ళ సర్వీసులోని నిజాయితీని నమ్మలేకపోయారనే నా బాధ అంతా ! ఎల్లాగో అలాకాలం గడపకపోము, ధర్మం గెలుస్తుంది. అనుకునే వాణ్ని ఇదివరకు ఇప్పుడు ఆ నమ్మకంకాస్తా బూడిద అయ్యింది.

మంగ ; ఛీ ఛీ ! మెరక్కపోయి వెళ్ళేను. పేరంటానికి ఇంత కుచ్చితం మనుష్యులు అనుకోలేదు. ఈ దిక్కు మాలిన పేరంటం ధర్మమా, అంటూ మన గ్రాసంఅంతా మట్టిపాలయింది ! వెధవ పేరంటం ఛీ ఛీ !

ముకుం : తప్పు మంగళా ! అలా అనకు. పద ఫొటో స్టూడియోకి. నీ సరదా నేనెందుకు కాదనాలి ?

(నిష్క్రమిస్తూండగా తెర వ్రాలుతుంది)

(ఇందులోని పాత్రలు కల్పితాలు, సరదాగా వ్రాసినది అని గమనించ ప్రార్థన. ఈ ఏకాంకిక శ్రీ కాకుళం. స్త్రీ సమాజ సభ్యులచే ప్రదర్శింప బడి నది.) ఎవరైనా ప్రదర్శించ దలుచు కున్న, రచయిత్రి అనుమతి పొంద వలెను )